

కొందుర్గు, మార్చి 26: మాజీ మంత్రులు కేటీఆర్, సబితాఇంద్రారెడ్డిలను హైదరాబాద్‌లో కొందుర్గు మండలానికి చెందిన బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనల్లో కొన్ని అసంబద్ధంగా ఉన్నాయని, వాటిపై అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో చెన్నయ్య, ప్రవీణ్, శేఖర్, నాగేశ్, బలరాజ్, ఆనంద్‌చారి పాల్గొన్నారు.

జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడుగా బస్వరాజ్ పటేల్

వికారాబాద్, మార్చి 26 : జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా నూలి బస్వరాజ్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం వికారాబాద్ కోర్టులో కార్యవర్గానికి ఎన్నిక నిర్వ హించగా న్యాయవాదులు అందరూ నూలి బస్వరాజ్ పటేల్ కు మద్దతు తెలిపి అధ్యక్షుడిగా ఎన్నిక చేశారు. అదేవిధంగా కార్యదర్శిగా పోలీస్ వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా మోహన్ రాథోడ్, క్రీడలు , సాంస్కృతిక కార్యదర్శిగా రమేశ్‌ను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి శుక్లవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నూలి బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా న్యాయవాదులందరికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలి

కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డికి పన్నులు చెల్లిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్‌శర్మ

కులకచర్ల, మార్చి 26 : పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌడాపూర్ మండలం మరికల్ గ్రామంలో గ్రామస్తుల నుంచి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలంటే పంచాయతీలో పన్నులు వంద శాతం చెల్లించాలని కోరారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, తాగునీటి వసతి, ఇతర పనులను నిర్వహించాల్సి ఉంటుందని, దీని కోసం అందరూ పన్నులు చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో కులకచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్‌శర్మ పాల్గొన్నారు.

■ ఉచిత కంటి వైద్య శిబిరం..

వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ మాధురి, ఆప్తాల్మిక్ అధికారి జవహర్‌లాల్

కులకచర్ల, మార్చి 26 : కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. మొత్తం 69 మందికి పరీక్షలు నిర్వహించగా 51మందికి శుక్లవ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారిలో 28 మందికి తక్షణమే ఆపరేషన్ చేయాలని వారిని హైదరాబాద్‌లోని పుష్పగిరి ఆస్పత్రికి పంపించినట్లు ఆప్తాల్మిక్ అధికారి జవహర్‌లాల్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మాధురి, ఏఎన్ఎం సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, పుష్పగిరి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

■ సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

బొంరాస్‌పేట్, మార్చి26 : బొంరాస్‌పేట్ మండలం మహంతీపూర్ గ్రామంలో రూ.10లక్షల సీఆర్ఆర్ నిధులతో వేయనున్న నూతన సీసీ రోడ్డు పనులకు నాయకుడు నర్సింహులు గౌడ్ బుధవారం భూమిపూజ కార్యక్రమంలో జయకృష్ణ,వెంకట్‌రాములుగౌడ్,రాంచంద్రారెడ్డి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి పీఏసీఎస్ కృషి

వికారాబాద్, మార్చి 26 : రైతుల అభివృద్ధికి పీఏసీఎస్ కృషి చేస్తున్నదని వికారాబాద్ శివారెడ్డిపేట పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివారెడ్డిపేట పీఏసీఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ కార్యాలయానికి వచ్చిన నిధులు, ఖర్చులు, మిగులు వంటి తదితర వాటిని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రాప్ లోన్, డిపాజిట్ తదితర వంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రైతులు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తే వారికి మరింత రుణాలు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. పంట పెట్టుబడులకు, ఆధునిక పద్ధతులకు రుణాలు తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఎరువులు తదితర వాటిని రైతులు కొనుగోలు చేసుకొని వ్యవసాయం మరింతగా పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కిషన్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, పాలక వర్గం సభ్యులు జనార్దన్‌రెడ్డి, లక్ష్మయ్య, వీరారెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

బంట్వారం, మార్చి26 : మండల పరిధిలోని యాచారం గ్రామానికి చెందిన సూడే మహిపాల్‌రెడ్డి (35) మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. మద్యం మత్తులో గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణలోని చెట్టుకు ఉరివేసుకున్నాడు. ఉదయం పాఠశాల ఆవరంలో మృతుడిని చూసిన వారు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. భార్య మీనాక్షి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు

కాంగ్రెస్ పాలనలో... పడకేసిన పారిశుధ్యం

అపరిశుభ్రంగా గ్రామాలు, పట్టణ వార్డులు

తాండూరు మండలం అల్లాపూర్‌లో ఇండ్ల మధ్యలో మురుగు కుంట

తాండూరు, మార్చి 26: కాంగ్రెస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలోని పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో మురుగు కాలువలు సరిగా తీయక పోవడంతో దుర్వాసనతో పందుల స్వైరవిహారం కనిపిస్తున్నది. గ్రామాల్లో సర్పంచ్‌లు, మున్సిపల్ వార్డుల్లో పాలకులు లేక పోవడంతో ప్రత్యేక అధికారులను నియమించడంతో ఎక్కడి సమస్యలు అక్కడే రాజ్యమేలుతున్నాయి. బీఆర్ఎస్ పాలనలో మండుటెండల్లో పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతుండేవి. పంటల సాగుతో పాటు తాగు నీటి సమస్యలు ఉండేవి కావు. కాంగ్రెస్ పాలనలో ఏ ఊరుకి వెళ్లినా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. పల్లెల అభివృద్ధికి కేసీఆర్ 'పల్లె ప్రగతి' పేరుతో ప్రత్యేక నిధులు విడుదల చేయడంతో గ్రామపంచాయతీలు సస్యశామలంగా ఉండేవి. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో మురుగు నీటితో గ్రామాలు స్వాగతం పలుకుతున్నాయి. పంచాయతీ అధికారులు కూడా పట్టించుకోక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బీఆర్ఎస్ సర్కా ర్ గ్రామాలకు ఇచ్చిన ట్రాక్టర్లలో ఇప్పుడు డిజిల్ కూడా పోసుకునేందుకు నిధులు లేకపోవడంతో ట్రాక్టర్లు గ్రామాల్లో ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. దీంతో గ్రామాల్లో చెత్త, మురుగు నీటి నిల్వలతో ఈగలు, దోమలు, పందులు ఎక్కువై జనం జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికైన గ్రామాలపై కాంగ్రెస్ సర్కార్ కండ్లు తెరచి చూసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నాడు..

నేడు..

పరిగి, మార్చి 26: పచ్చదనం పెంపుతో పర్యావరణ సమతుల్యత సాధించడం ద్వారా మానవులతోపాటు జీవకోటికి మేలు కలుగుతుందనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వగా నేటి పాలనలో సరైన పట్టింపులేని ధోరణితో మొక్కలు ఎండిపోయిన పరిస్థితి కనిపిస్తున్నది. అప్పట్లో మొక్కలకు నీరు పోసేందుకు ప్రతి గ్రామపంచాయతీకి ట్యాంకర్ సైతం కొనుగోలు చేసి ఎండాకాలంలో నీరు పోయించడం ద్వారా మొక్కలన్నీ బతకాలనే ఉద్దేశంతో నాటి సర్కారు పనిచేసింది. గ్రామపంచాయతీలలో ట్యాంకర్లు ఉన్నప్పటికీ శ్రద్ధ కరువై నీరు పోయలేక నేడు మొక్కలు ఎండిపోతున్నాయి. పరిగి మండలం రాఘవాపూర్ స్టేజీ నుంచి గ్రామంలోకి బీఆర్ఎస్ సర్కారు హయాంలో సీసీ రోడ్డును విశాలంగా నిర్మాణం చేపట్టి, డివైడర్ ఏర్పాటు చేసి మధ్యలో చక్కటి మొక్కలు నాటారు. దీంతో చూడచక్కగా అందంగా కనిపించేది. ఉత్తమ గ్రామపంచాయతీగా పేరు తెచ్చుకుంది. కానీ నేడు డివైడర్ మధ్యలో మొక్కలే లేని వైనం కనిపిస్తుంది. మరోవైపు వైకుంఠధామం వద్ద సైతం పెద్ద ఎత్తున మొక్కలు నాటగా ప్రస్తుతం మొక్కలు లేని పరిస్థితి చూస్తే మొక్కల పెంపకంపై నేటి ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తుంది. కేవలం నిర్లక్ష్యం వల్లే మొక్కలు ఎండిపోతున్నాయన్నది వాస్తవం.

■ చలివేంద్రాల ఏర్పాటు..

దోమ, మార్చి 26: దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యదర్శి రవిందర్‌రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కారోబార్ అంజిలయ్య, వాటర్‌మెన్ మల్లేశం, ఎలక్ట్రీషియన్ మైముద్, గ్రామ ప్రజలు ఖదీర్, పెంటయ్య, జంగయ్య పాల్గొన్నారు.

పూడూరు: పూడూరు మండలం కడ్మూర్ గ్రామంలోని బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని మొర్రి చిన్న బందయ్య స్వచ్ఛందంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కె.విఠలయ్యగౌడ్, కె.వెంకటయ్య, సుక్కయ్య, నర్సింహులు, బాలకిష్టయ్య, రమేశ్, రామచంద్రయ్య, మైసయ్య, రమేశ్ రాజు తదితరులు ఉన్నారు.

పరిగి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా
సుఖేందర్‌రెడ్డి బాధ్యతలు

పరిగి, మార్చి 26: పరిగి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా సుఖేందర్‌రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన సిద్దిపేట్ డిపో మేనేజర్‌గా పనిచేస్తూ పరిగి డిపో మేనేజర్‌గా బదిలీ అయ్యారు. పరిగిలో పనిచేస్తున్న డిపో మేనేజర్ కరుణ శ్రీ కామారెడ్డి డిపో మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ మేరకు సుఖేందర్‌రెడ్డి పరిగి డిపో మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

విధులకు ఆటంకం కలిగించిన
లారీ డ్రైవర్ రిమాండ్

తాండూరు రూరల్, మార్చి 26 : మైనింగ్ అధికారి విధులకు ఆటంకం కలిగించిన లారీ డ్రైవర్‌ను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 24వ తేదీన తాండూరు మండలం, గౌతాపూర్ చెక్ పోస్టు సమీపంలో నాపరాతి లోడ్ లారీ వెళుతుండగా, మైనింగ్ అధికారి తూర్పు సూర్యకాంత్‌రెడ్డి లారీని ఆపేందుకు వెళ్లగా, లారీ డ్రైవర్ ఆకస్మాత్తుగా డోర్ తీయగా, అధికారి గాయమైంది. అదేవిధంగా విధులకు ఆటంకం కలిగించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లారీ డ్రైవర్ జాదవ్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ..
వ్యక్తి మృతి

మర్పల్లి, మార్చి 26 : చెట్టుపై నుంచి పడి అసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కోటమర్పల్లి గ్రామంలో చోటు చేసుకుంది.. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోటమర్పల్లి గ్రామానికి చెందిన చాకలి రాజు 15 రోజుల క్రితం తన పొలం వద్ద ఉన్న చింత చెట్టుకు చింత పండు రాలుపుతుండగా చెట్టుపై నుంచి కింద పడ్డాడు.. దీంతో గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.. మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ రాజు మృతి చెందినట్లు తెలిపారు.. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సజావుగా పదో తరగతి పరీక్షలు

కేరెళ్లి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్స్

ధారూరు, మార్చి 26: పదో తరగతి గణితం పరీక్ష బుధవారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేరెళ్లిలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని ధారూరు, ధారూరు (బాలికల), నాగారం, కేరెళ్లి, కుక్కింద, తరిగోపుల, నాగసముందర్, మోమిన్‌కలాన్, కేజీబీవీ పాఠశాల నుంచి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 292మంది విద్యార్థులకుగాను 291 మంది విద్యార్థులు హాజరుకాగా ఒక విద్యార్థి గైర్హాజయ్యారు. ధారూరు పరీక్షా కేంద్రం 151 మందికి గాను 150మంది, కేరెళ్లి పరీక్షా కేంద్రంలో 141 మందికి గాను 141మంది విద్యార్థులు హాజరయ్యారు. ధారూరు పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి గైర్హాజయ్యారు.

బషీరాబాద్: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ వెంకటేశ్ ఎస్సై శంకర్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని సౌక ర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుంగా అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని నిర్వహకులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురికా కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

తెలంగాణ మోడల్ పాఠశాల వద్ద తహసీల్దార్, ఎస్సై

రేపు దుకాణాల సముదాయం వేలం

పెద్దేముల్, మార్చి 26: పెద్దేముల్ గ్రామ పంచాయతీ పరిధిలో గల తొమ్మిది దుకాణాల సము దాయానికి, వాటర్ ఫిల్టర్, తైబజారు ఈ నెల 28 న వేలం వేస్తున్నట్లు పెద్దేముల్ స్పెషల్ ఆఫీసర్ దీరజ్ కుమార్ తెలిపారు. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు గ్రామ పంచాయతీకి ఇంటి పన్ను, నల్లా పన్ను, మొదలగు ఎలాంటి పన్నులు బకాయి ఉండరాదు. వేలంలో పాల్గోనే వారు ఉదయం 8.30 నుంచి 10 గంటల లోపు ఒక్కొక్క వేలంకు రూ. 15వేలు డిపాజిట్ చెల్లించి రషీదు పొందాలని, సమయం దాటిన తర్వాత ఎలాంటి డిపాజిట్‌లు తీసుకోబడవని తెలి పారు. ఉదయం 10:30 నుంచి 11: 30 వరకు తై బజార్ వేలం ఉంటుందని , 11:30 నుంచి 12-30 వరకు దుకాణ సముదాయలు వేలం ఉంటుందని తెలిపారు అలాగే 12:30 నీటి ఫిల్టర్ వేలం ఉంటుందని తెలిపారు. ఈ వేలం 31 మార్చి 2026 వరకు అద్దెకు ఇవ్వడానికి వేస్తున్నట్లు, వేలంలో పై వాటిని దక్కించుకున్న వారు అదే రోజు మిగిలిన మొత్తం డిపాజిట్ కట్టి రషీదు తీసుకోవాలని తెలిపారు. తై బజారు వేలం దక్కించుకున్న వారు ఒక్కో దుకాణంకు గాను రూ.27లు మాత్రమే వసూలు చేయాలని నిబంధన పాటించాలి. ప్రతి వేలంకు అప్లికేషన్ ఫీజు రూ. 200 లు చెల్లించాలని వీటని తిరిగి ఇవ్వబడవని గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ధీరజ్ కుమార్ తెలిపారు.

మద్యంమత్తులో గొంతు కోసుకున్న వ్యక్తి క్షేమం



బొంరాస్‌పేట్, మార్చి 26 : మద్యం మత్తులో బ్లేడ్‌తో గొంతు కోసుకున్న ఘటన మండల పరిధిలోని కొత్తూర్ గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం గ్రామానికి చెందిన వెంకటేశ్ తండ్రి నర్సయ్య (35) అనే వ్యక్తి మద్యం మత్తులో బ్లేడ్‌తో గొంతు కోసుకోగా కుటుంబ సభ్యులు 108 అంబులె న్సులో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించడంతో బాధితుడు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

పేదల ఇండ్లను అడ్డుకుంటే ఊరుకునేది లేదు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, బాధితులు

పరిగి, మార్చి 26: పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకులగడ్డలో పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లను అడ్డుకుంటే ఊరుకునేది లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య హెచ్చరించారు. నూతనంగా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లను అడ్డుకోరాదని, ఇప్పటికే నిర్మాణం చేపట్టిన వాటికి ఇంటినెంబర్లు ఇవ్వడంతోపాటు విద్యుత్, తాగునీటి కనెక్షన్‌లు ఇవ్వాలన్నారు. ఈ మేరకు డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో పరిగి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి అధికారికంగా సర్టిఫికెట్ ఇచ్చిందన్నారు. కొంతమంది లబ్దిదారులు ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇండ్లు నిర్మించుకోలేదని, కొంతమంది ఇటీవల నిర్మించుకుంటుండగా తహసీల్దార్ అడ్డుపడుతున్నారని విమర్శించారు. ఇంటి నిర్మాణాలకు ఎందుకు అడ్డుపడుతున్నారని అడుగగా ఇల్లు నిర్మించుకోకుండా చూడాలని ఎమ్మెల్యే చెప్పడం వల్లే అడ్డుకుంటున్నట్లు చెప్పారన్నారు. ప్రభుత్వాలే సర్టిఫికెట్‌లు ఇచ్చి నేడు అడ్డుకునే ప్రయత్నం చేయడం తగదన్నారు. ఇప్పటికే ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారికి వెంటనే ఇంటినెంబర్లు ఇవ్వాలని, విద్యుత్, తాగునీటి కనెక్షన్‌లు ఇవ్వాలన్నారు. లేనియెడల సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆనంద్‌రావుకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు హబీబ్, శేఖర్, గఫార్, గౌస్, అశోక్, వెంకటయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం మంత్రి పదవులు ఇవ్వాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొందుర్గు, మార్చి 26: రాష్ట్ర క్యాబినెట్‌లో బీసీలకు 42శాతం మంత్రి పదవులను ఇవ్వడంతోపాటు ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీ కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ బీసీసెల్ మండల అధ్యక్షుడు నర్సింహులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో కాంగ్రెస్ నాయకత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్యాబినెట్‌లో బీసీలకు 42శాతం మంత్రి పదవులను కట్టబెట్టాలన్నారు. బీసీ, బీసీ ఉప కులాలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి రూ.20వేలకోట్లను ఇస్తామని చెప్పిన హామీ ఎప్పుడు అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో బాబురావు, యాదయ్య, గణేశ్, రాంచంద్రయ్య, మోతిలాల్, నర్సింహులు, జహంగీర్, మురళీ, పాండు, అజయ్, శివరాజ్, సత్యం పాల్గొన్నారు.

రేషన్ డీలర్లతో తహసీల్దార్ సమీక్ష

దౌల్తాబాద్,మార్చి 26: మండలంలోని అన్ని రేషన్‌షాపు డీలర్లతో బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాయత్రీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగాది పండుగ నుంచి ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ నేపథ్యంలో ఇప్పటి వరకు ప్రభుత్వం రేషన్ షాపుల్లో మిగిలినటువంటి బియ్యాన్ని ప్రతి డీలర్ తిరిగి స్టాక్ పాయింట్లకు పంపించాలని ఆదేశించారు. ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అందించాలన్నారు. డీలర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యూటి తహసీల్ధార్ చాంద్‌పాషా పాల్గొన్నారు.

భూమికి రక్షణ కల్పించాలని
పోలీస్‌లకు ఫిర్యాదు

తుర్కయంజాల్, మార్చి 26: పొలంలోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ప్రహరీ ని కూల్చడంతో పాటుగా పక్కనే ఉన్నా వెంచర్‌లోని కడీలు, ప్రీకాస్ట్ వాల్‌ను ధ్వంసం చేసిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కయంజాల్ రెవెన్యూ పరిధి కమ్మగూడ సర్వే నెంబర్ 240/అఆలో బుధవారం ఉదయం కొందరు గుర్తు తెలియని వ్యక్తు లు పొలంలోకి ప్రవేశించి పొలం చుట్టూ ఉన్న ప్రహరీని కూల్చడంతో పాటుగా అదే సర్వే నెంబర్‌లోని ప్లాట్ల కడీలను, ప్రీకాస్ట్ వాల్‌ను ధ్వంసం చేశారు. వెంటనే స్థానికులు అప్రమత్తమై స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించారు. దీంతో పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని గుర్తు తెలియని వ్యక్తులను చెదరగొట్టారు.ఈ మేరకు తమకు రక్షణ కల్పించడంతో పాటుగా భూమి వద్ద ఉన్న వ్యక్తులు అక్కడి నుంచి పంపించాలని కోరుతూ భూ యాజమానురాలు తీగల సౌమ్యతో పాటు గా ప్లాట్ల యాజమానులు వనస్థలిపురం పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తిని దాని యజమాని అనగా IRA రియాలిటీ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (PAN AAFCI2025R), కార్యాలయం: 4-49/2, అన్వయ కన్వెన్షన్ రోడ్, వట్టినాగులపల్లి, గండి పేట మండలం, హైదరాబాద్-500032, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని డైరెక్టర్/అధీకృత సంతకందారు శ్రీ వీరా రెడ్డి పోశం తండ్రి పోశం వెంకట్ రెడ్డి, వయస్సు సుమారు 44 సం.లు, నివాసం: మెయిన్ రోడ్, మేళ్ళచెరువు, సూర్యాపేట జిల్లా-508248 వారి నుండి కొనుగోలు చేయదలిచారు.

పైన తెలిపిన ఉద్దేశిత విక్రయ లావాదేవీపట్ల ఎవరికైనా ఏవేని ఆక్షేపణలు, క్లెయిములు, ప్రయోజనాలు, వివాదాలు ఉన్నట్లయితే, వారు ఈ ప్రచురణ తేదీ నుండి పదిహేను (15) రోజులలోగా వారి ఆక్షేపణలు, క్లెయిములు, ప్రయోజనాలు లేదా వివాదాలకు మద్దతునిచ్చే డాక్యుమెంటరీ రుజువుతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేనిచో, షెడ్యూలు ఆస్తికి సంబంధించి థర్డ్ పార్టీ క్లెయిములు/ఆక్షేపణలు/వివాదాలు లేవని భావించి, పైన తెలిపిన యజమానితో విక్రయ వ్యవహారాన్ని నా క్లయింట్ పూర్తి చేసుకొనుటకు ముందుకు సాగుతారు మరియు ఆ తర్వాత క్లెయిములు/ఆక్షేపణలు/వివాదాలు అనుమతించబడవు. అంతేకాకుండా, నా క్లయింట్ షెడ్యూలు ఆస్తులను స్వాధీనం చేసుకుంటారు మరియు సదరు ఆస్తి యొక్క వివాదరహిత స్వాధీనతకు ఎవరైనా భంగంకలిగించినట్లయితే, వారిపై క్రిమినల్ & చట్టపరమైన చర్యలు చేపట్టబడతాయి.

షెడ్యూలు ఆస్తి

రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం, కొండకల్ గ్రామంలోని సర్వే నెం.555/39లో 5566 చ.గజాలు లేదా ఎక.1-06 గుంటల విస్తీర్ణం యావత్తు. సరిహద్దులు: తూర్పు: విక్రయదారుకి చెందిన భూమి, పడమర: సర్వే నెం.555 భాగంలో భూమి, దక్షిణం: 100 అ.వెడల్పు రోడ్, ఉత్తరం: ఇతరుల భూమి.

నా క్లయింట్ అనుమతితో జారీచేసిన దిగువ సంతకందారు

సం/- కె.విజయ రామ రాజు,
ఎస్.సతీ బాబు, అడ్వకేట్స్
ఫ్లాట్ నం.406, పావని లక్ష్మి నివాస్
మాదాపూర్, హైదరాబాద్ - 500 081.
ఫోన్: + 9848211033, 9848956789

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962